TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరువయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 57 18- 5 - 2024 శనివారం పేజీలు : 6 వెల.4/-

# రుణమాఫీయే అజెండా!

నేటి కేబినెట్ భేటీలో దీనిపైనే ప్రధాన చర్చ



- నిధుల సమీకరణపై చర్చించనున్న మంత్రివర్గం
- అజెండాలో ఏపీతో విభజన సమస్యలు
- మార్కెట్ విలువలు.. రిజిస్ట్రేషన్ చార్జీల సవరణ ధాన్యం కొనుగోళ్లు..
- వానాకాలం పంట విధానం విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారాల పంపిణీ
- కేబినెట్ సమావేశం నిర్వహణకు ఈసీకి లేఖ

**హైదరాబాద్, మే 17**

ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట రుణాలను ఆగస్టు 15 లోపు మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇందుకోసం ఆదాయ మార్గాలను అన్వేషిస్తోంది. రుణమాఫీ అంశంమే ప్రధాన ఎజెండాగా శనివారం రాష్ట్ర మంత్రిమండలి సమావేశమవుతోంది. ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో మధ్యాహ్నం కేబినెట్ భేటీ ప్రారంభం కానుంది. అయితే రాష్ట్రంలో ఇప్పటికీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. పార్లమెంటు ఎన్నికలు ముగిసినా.. కౌంటింగ్ ప్రక్రియ మిగిలే ఉన్నందున కేబినెట్‌లో ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడానికి వీలుండదు. అందుకే మంత్రివర్గ సమావేశ నిర్వహణకు అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది.

అనుమతి రావడం లాంఛనమేనని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, కేబినెట్ సమావేశంలో ప్రధానంగా రుణమాఫీ పథకంతోపాటు విభజన సమస్యలు, రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంపు డ్యూటీల సవరణ, ఆదాయ వనరుల సమీకరణ, ధాన్యం కొనుగోళ్ల పురోగతి, వానాకాలం పంట ప్రణాళిక, మేడిగడ్డ బ్యారేజీపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదిక, విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాల పంపిణీ, వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక తదితర అంశాలు చర్చకు రానున్నాయి.

**రెండు నెలల తరువాత కేబినెట్ భేటీ..**


నిజానికి రెండు నెలల సుదీర్ఘ విరామానంతరం కేబినెట్ సమావేశం కాబోతోంది. మార్చి 12న జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రతి నియోజకవర్గానికి 3,500పక్కా ఇళ్లను కేటాయిస్తూ మొత్తం 4.5లక్షల ఇళ్లు మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించింది. ఆ తర్వాత పార్లమెంటు ఎన్నికలు రావడంతో పాలనపై ప్రభుత్వం పెద్దగా దృష్టి పెట్టలేకపోయింది.

# ఐదు రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్, మే 17 :** మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తన ద్రోణి ఏర్పడిందని, దీని ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే ఐదు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయని తెలిపింది. శనివారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మలాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబనగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. మహబూబాబాద్ జిల్లాలో శుక్రవారం అతి భారీ వర్షం కురిసినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ కే నాగరత్న తెలిపారు.





# నిరుపేదలు,రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకు సహకార సంఘాల తోడ్పాటు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

నిరుపేదలు,రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకు ఆయా కుటుంబాలను బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవ సహకార సంఘాలు,పాల ఉత్పత్తుల సహకార,సంఘాలు మరియు మత్స్య సహకార సంఘాలు,కల్లుగీత కార్మిక సహకార సంఘాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి నిరుపేదలు,రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకు సహకార సంఘాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రజల అవసరాలను గుర్తించి అందుకు తగినట్టుగా ప్రాధాన్యత గల అంశాలను ఎంచుకొని గ్రామస్థాయిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ల నిర్మాణం మరియు జన ఔషధ మందుల షాపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.తొలి విడతగా సహకార శాఖ గుర్తించిన సహకార సంఘాలలో పెట్రోల్ బంక్ ల నిర్మాణం మరియు జన ఔషధ మందుల షాపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మత్స్య సహకార సంఘాలు,పాల ఉత్పత్తుల సహకార సంఘాలు అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు.జిల్లాలో రైస్ మిల్స్,పెట్రోల్ బంక్స్ వంటి వాటికి కొరత ఉన్నందున సహకార సంఘాల ద్వారా పైన పేర్కొన్నవాటిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.గోడౌన్ల నిర్మాణం చేపట్టడం ప్రశంసనీయమన్నారు.గొర్రెల పెంపకానికి డిమాండ్ ఉన్నందున పశుసంవర్ధక శాఖ సహకారంతో గొర్రెల పెంపకం,విక్రయాలు, మార్కెట్ సదుపాయాలతో నిరుపేదల ఆర్థిక అభివృద్ధి పెరిగే



అవకాశం ఉన్నందున దృష్టి సారించాలన్నారు.మలిదశగా హౌసింగ్,కల్లుగీత కార్మికుల సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సహకారంతో మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని తద్వారా మహిళలు మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో జడ్పి సిఈఓ అనిల్ కుమార్,సహకర శాఖ అధికారి రాజేందర్ రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్,పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్, మత్స్యశాఖ అధికారి నాగులు,డీసీసీబీ అధికారి నవీన్,విజయ డైరీ అధికారి హరి కృష్ణ మరియు సహకార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గౌడ్ గెలుపు తథ్యం

**– భువనగిరి కోట పై బీజేపీ జెండా ఎగరడం ఖాయం**

**– బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు తథ్యం అని,భువనగిరి కోట పై బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ విజయంఖాయమని తేలిందన్నారు.పార్టీలకు అతీతంగా కూడా బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేసిన వారు వేలల్లో ఉన్నారని,భువనగిరి పార్లమెంట్ స్థానాన్నిగెలవబోతున్నాం,మోదీ మూడవసారి ప్రధానమంత్రిఅవుతారని ధీమా వ్యక్తం చేశారు.మండల కార్యకర్తలను ఉద్దేశిస్తూ బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకుపేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదేస్ఫూర్తితో రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న భాజపా అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం చేయొద్దు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



నీటి సంపులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం పర్యవేక్షించారు.జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్డులో గల మండల ప్రజా పరిషత్ పాఠశాల (ఎంపీపీఎస్)ను సందర్శించి,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తాగునీటి సంపులు,మరుగుదొడ్లను పరిశీలించి,పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. అలాగే వాష్ ఏరియా బేసిన్ లలో ట్యాప్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.విద్యుత్తు,కాంపౌండ్ వాల్,గేట్,తదితర మౌలిక సదుపా యాలపై ఆరా తీసి,తగిన సూచనలు చేశారు.ఎటువంటి నిర్లక్ష్యం తగదని,ఈ గుర్తించిన పనులను వేగవంతం చేసి,ఈ నెల 25 లోగా పూర్తిచేయాలని తెలిపారు.ఈ పరిశీలనలో ఆయన వెంట డీఈఓ రాము,సంబంధిత సిబ్బంది,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతగా పని చేయాలి

**పాపన్నపేట ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి**

మన సాక్షి /గొంతుక న్యూస్,పాపన్నపేట:




రైతులు శ్రమించి పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో జాప్యం జరుగుతుందని ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు వద్ల కుబేరుడు పేర్కొన్నారు.శుక్రవారం పాపన్నపేట మండల కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా పాపన్నపేట వ్యవసాయ అధికారి నాగం కృష్ణ మాట్లాడుతూ..నేను పాపన్నపేటకి ఇంచార్జ్ గా వున్నాను.ప్రతి ఒక్కరికి ఫోన్ లో అందుబాటులో ఉంటూ మాట్లాడుతున్నానని అన్నారు.ఇక్కడి సమస్యలను ఉన్నతాధికాలకు తెలియజేస్తున్నానని అన్నారు.ఆనంతరం ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..పెద్ద మండలం కాబట్టి రైతుల కోసం అధికారులు బాధ్యతగా పనిచేయాలని చెప్పారు.విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు జాగ్రత్తతో సమస్యలు రాకుండా సమన్వయంతో శాఖ పరమైన పనులు చేయాలని సూచించారు.ఎక్సైజ్,పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.ఇందులో భాగంగా వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం,కోఆప్షన్ గౌస్,ఎంపీటీసీ సభ్యులు అకుల శ్రీనివాస్,రమేష్ గౌడ్,మౌనిక రాజు,విద్యాధికారి నీలకంఠం,వైద్యాధికారి హరిప్రసాద్,నాయిమ్,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## పదవతరగతి విద్యార్థినికి ఘన సత్కారం

మన సాక్షి గొంతుక మే 17(చెన్నూర్)

మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణం లోని జెడ్పీ హైస్కూల్లో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో మండల్ టాపర్ 10/10 సాధించిన విద్యార్థిని యశస్విని ఘన సత్కారం నిర్వహించారు. వినోద్, వివేక్ యువసేన అధ్యక్షులు తనుగుల రవి కుమార్ చేతుల మీదుగా విద్యార్థిని సత్కరించారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అత్యున్నతమైన విద్యను అందించడంలో విజయవంతంగా ముందుకు సాగుతున్న జెడ్పీ హైస్కూల్ విశిష్టతను కొనియాడారు. అంతేకాకుండా జెడ్పీ హై స్కూల్ లో విద్య అంటే భవిష్యత్తులో బంగారు బాట అని ఎంతో సంతోషంతో తన భావాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. రమేష్ రెడ్డి, అఖిల్, ఇర్ఫాన్, ముబీన్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగా వడ్లతో కన్యకా పరమేశ్వరి చిత్రాన్ని రూపోందించారు

**భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**

గజ్వేల్,మే,17,మనసాక్షి గొంతుక



కన్యకా పరమేశ్వరి మాత జయంతిని పురస్కరించుకొని అద్దాల మందిరం వద్ద అమ్మ వారి చిత్రాన్ని వడ్లను,ఆవాలను ఉపయోగించి రెండు రోజులు శ్రమించి అత్యంత అద్భుతంగా కన్యకా పరమేశ్వరి చిత్రాన్ని అపురూపంగా రూపొందించి, ప్రత్యేక పూజలు జరిపి రామకోటి కార్యాలయం లో ఆవిష్కరించారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు,రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుణ్ణి సేవించుకోడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు.నాలో ఉన్న ఆధ్యాత్మిక కలకు పదునుపెట్టి ఆ పరమాత్ముని చిత్రాలు ఎన్నో చిత్రించానన్నాడు.శాశ్వతమైన భగవన్నామాన్ని ప్రతి ఒక్కరు స్మరించాలన్నారు. కన్యకా పరమేశ్వరి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. వైశ్యుల కుల దైవం కన్యకా పరమేశ్వరి మాత అన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ తిమ్మమ్మ అవ్వ దశ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**వేదాంతంశ్రీకాంతఆచార్యులు, గ్రామ ప్రజలు.**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జోగులాంబగద్వాలజిల్లా

జోగులాంబగద్వాలజిల్లా,అలంపురంనియోజకవర్గం ఇటిక్యాల మండలం ఉదండాపురం గ్రామంలో గత (10) సంవత్సరాల క్రితంనిర్మించిన శ్రీశ్రీశ్రీతిమ్మమ్మఅవ్వఆలయమునందు(దశ)వార్షికబ్రహ్మోత్సవాలలో (3) రోజుల కార్యక్రమంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వర స్వామివారియొక్కబ్రహ్మోత్సవాలసందర్భంగా(2)వరోజుఅయినశుక్రవారంనాడు పూజారులుశ్రీకాంత్,ఆచార్యులు,వెంకటేశ్వర ఆచార్యులు,ఉదయకుమార్, ఆచార్యులఆధ్వర్యంలోప్రాతః కాలంలోసబాప్రార్థన,సుప్రభాతసేవతో మొదలుకొని, విశ్వక్షేణహోమం,నవగ్రహహోమం,మూలమూర్తుల హోమం, పుణ్యాహ వచనం, రిత్విక వరణం, కంకణ ధారణ, గరుడ తాళములు,శ్రీశ్రీశ్రీతిమ్మమ్మ అవ్వప్రధాన కలశ ఆవాహనం, మొదలగు కార్యక్రమాలుగ్రామప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలోగ్రామప్రజలుపెద్దఎత్తునపాల్గొన్నారు. మహామంగళహారతి. అనంతరం(సంతానం కానిజంటలకు)శ్రీశ్రీశ్రీతిమ్మమ్మ అవ్వ ఆలయమునందుభక్తులు(నిష్టతో)చేసినపెసరబ్యాళ్లు,అన్నముతోకలిపినముద్దలను పూజారివేదాంతం.శ్రీకాంత్,ఆచార్యులవారిశిష్యబృందంచేతులమీదుగా సంతానం కానిజంటలకు గరుడనివేదన,గావించడం జరిగింది. అట్టిప్రసాదాన్ని ఆలయం చుట్టూ(ఐదు)సార్లుప్రదక్షిణచేసి,తిమ్మమ్మఅవ్వనుమదిలోతలచుకుని తిన్నచో సంతానంకలుగుననిఆగ్రామప్రజలనమ్మకం. చివరగా శ్రీకాంత్ ఆచారి శిష్య బృందం చేతులమీదుగాభక్తులకు తీర్థప్రసాదవితరణచేశారు.

## ధాన్యం కొనుగోలు జాప్యంపై రైతుల నిరసన

మన సాక్షి గొంతుక/న్యూస్ : పాపన్నపేట



వరిధాన్యం కొనుగులులో జాప్యంపై రైతులు కన్నెర్ర చేశారు. పాపన్నపేట మండలం మెదక్-బొడ్మట్ పల్లి ప్రధాన రహదారి మిన్పూర్ లో శుక్రవారం రోడెక్కి నిరసన తెలిపారు.ఆకాల వర్షాలతో ధాన్యం తడిసి తమకు ఇబ్బంది జరుగుతుందని వాపోయారు.వాహనాలు నిలిచి పోయి ట్రాఫిక్ అంతరాయం కలిగింది.రైతుల సమస్య పరిష్కరిస్తామని పాపన్నపేట తహసీల్దార్ లక్ష్మణ్ బాబు వారికి హామీ ఇచ్చారు.స్థానిక ఎస్ ఐ నరేష్,నాయకులు వడ్ల కుబేరుడు,లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఇటుక బట్టీలు

## బాల కార్మికుల నిర్మూలనపై కన్నేయండి సర్



మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతి నిధి:-

షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా వెలిస్తున్నాయి. అయితే బతుకుదెరువు కోసం ఎక్కడికెక్కడి నుంచో వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న వలస కూలీలు అష్ట కష్టాలు పడుతున్నారు. వెట్టి చాకిరి చేయించుకునే ఇటుక బట్టి నిర్వాహకులు నియోజకవర్గంలో అడ్డు అదుపు లేకుండా పోతుంది. కనీస వేతనం లేకుండానే కూలీల జీవితాలు అత్యంత దుర్భర పరిస్థితుల్లో గడిచిపోతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారు కావడంతో ఎవ్వరికీ చెప్పుకోలేని దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఫరూఖ్ నగర్ మండలం వెంకన్న గూడెం సమీపంలో ఇటుక బట్టి లో ఏళ్ళ తరబడి చైల్డ్ లేబర్ విధులు నిర్వహిస్తున్నారు.పంట పొలాలలో ఏర్పాటు చేయడమే కాకుండా స్థానికంగా ఉండే వనరులన్ని కొల్లగొడుతున్నారు. అక్రమ వ్యాపారాలు స్థానికంగా బహిరంగంగా కొనసాగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంటే ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహించే వారు మాత్రం ఉచిత విద్యుత్‌ను తమ వ్యాపారాలకు వాడుకుంటున్నారు. పట్టా భూములల్లో ఉన్న బోరులను సైతం వ్యాపారానికి అనుగుణంగా వాడుకుంటున్నారు. పరిసర ప్రాంతాలలోని కుంటల్లో, చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలించి ఇటుకల తయారీకి ఉపయోగిస్తున్నారు.

### చదువుకోవాల్సిన బాల్యంలో వెట్టిచాకిరి చేయిస్తున్న ఇటుక బట్టి నిర్వాహకులు

కార్మిక చట్టాలు కూడావర్తింపచేయకుండా వారితో పని చేయించుకుంటున్నారు. బాల కార్మికులతో పనులు చేయించడం చట్టరీత్య నేరం అయినా అవి పట్టింపు లేకుండా యదేచ్ఛగా మూడు పువ్వులు ఆరు కాయలుగా కోట్లు కొల్లగొడుతూ ఇటుక బట్టి వ్యాపారాలు కోట్లు గడిస్తున్నారు.కేవలం తిండి పెడితే చాలు ఇక్కడే పడి ఉంటారన్న రీతిలో వారి చేత ఇటుక బట్టి యజమానులు వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు.దానికి తోడు ఇతర రాష్ట్రాలు వలస రావడంతో ఎవరికి చెప్పు లేక గత్యంతరం లేక వారి వేదనలు భరిస్తున్నారు. మరోవైపు ఇటుక బట్టికి మట్టి కావాలంటే రెవెన్యూ అధికారుల నుండి అనుమతులు తీసుకోవాల్సి వుంటుంది. కానీ ఎటువంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ చెరువుల్లో ఉన్న మెత్తటి మట్టిని దర్జాగా సేకరించి పెద్ద పెద్ద గుట్టలుగా మట్టిని నిలువ చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అక్రమ ఇటుక బట్టీలను నివారించే నాధుడే కరువయ్యాడని స్థానికులు వాపోతున్నారు.సంబంధిత రెవెన్యూ అధికారులు,చైల్డ్ లేబర్ అధికారులు స్పందించి బాల కార్మికుల చేర నుంచి విముక్తి కల్పించాలని, ఇలాంటివి పునర్వృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరారు.



# నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

**నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కోడూరు శివకుమార్ గౌడ్**

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

మరో మూడు నిరుపేద కుటుంబాలకు కోడూరు శివకుమార్ గౌడ ఆర్థిక సాయం అందించారు. జనగామ జిల్లా,బచ్చన్నపేట మండలం, కొన్నె గ్రామంలో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతు మందులు కూడా కొనలేని స్థితిలో ఉన్న మూడు కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి మీకు కొండంత అండగా నేనున్నానని చెప్పి వారికి ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం పొందిన ఏనుగుల శ్రీలత. కుందాపూ ధనుంజయ. చీర మాధవి. గార్ల కుటుంబాలు శివకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

# యాసంగి ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించాలి





**- ఈ నెలాఖరుకల్లా పెండింగ్ ధరణి,ప్రజావాణి దరఖాస్తులను పూర్తిచేయాలి**

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్లు,పెండింగ్ ధరణి, ప్రజావాణి దరఖాస్తులు,విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులు,పాఠశాలల మౌలిక వసతులపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్,సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు,సలహాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జూన్ 12 న పాఠశాలల రీఓపెనింగ్ ఉన్నందున అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను వేగవంతం చేయాలన్నారు.టాయిలెట్స్, విద్యుత్,తాగునీరు,ఫర్నీచర్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఇప్పటికే జిల్లాకు యూనిఫాం క్లాత్ వచ్చినందున నాణ్యతను సరిచూసుకోవాలని, విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు.ఈ పనులపై ప్రతి రోజూ నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న ధరణి, ప్రజావాణి దరఖాస్తులను ఈ నెలాఖరుకల్లా పూర్తిచేయాలని సూచించారు.మిగిలిన ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేసి, సకాలంలో రైస్ మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు.అదే విధంగా రోజువారీ లక్ష్యాలుగా సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్సీఐకి పెట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీసీఎస్ఓ రోజా రాణి, డీఆర్డీఓ మొగులప్ప, డీఈఓ రాము, డీఏఓ వినోద్ కుమార్, డీఎం సీఎస్ ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిల్వ ఉంచిన ఆయిల్ నుంచి దుర్వాసన

**- వెంటనే అక్కడ నుంచి తొలగించాలి**

**- మున్సిపల్ కమిషనర్ కు కొత్తూరు తండా రైతుల విజ్ఞప్తి**

**- ఆయిల్ వాసనతో పాడి ఆవులు చనిపోతున్నాయని ఆవేదన**



కొత్తూరు మే 17 (మన సాక్షి గొంతుక )

అనుమతులు లేకుండా నిల్వ చేస్తున్న ఆయిల్ పరిశ్రమను అక్కడి నుంచి తొలగించాలని రైతులు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి శుక్రవారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కొత్తూరు తండాలోని సర్వే నంబర్ 52, 72 గల భూమి లో షెడ్డు వేసి ట్యాంకర్లలో ఆయిల్ తెచ్చి నిల్వ ఉంచుతున్నారు. ఆ తర్వాత వేరే ట్యాంకర్లలో అక్కడి నుండి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. నిల్వ ఉంచిన ఆయిల్ నుంచి దుర్వాసన వెలువడుతోంది. దీనివల్ల చుట్టుపక్కల పొలాల్లో ఉండే పాడి ఆవులు చనిపోతున్నాయని కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. వెంటనే అక్కడి నుంచి ఆయిల్ పరిశ్రమను తొలగించాలని వారు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.కమిషనర్ కు ఫిర్యాదు చేసిన వారు గోవింద్ నాయక్, అంజి నాయక్,బాలు నాయక్, రంజానాయక్,రమేష్ నాయక్, సోమ్లా నాయక్,సక్రు, తదితరులు ఉన్నారు.

# స్కూల్ యూనిఫామ్ దుస్తులు కుట్టించి సకాలంలో అందించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

సకాలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులు ను ఆదేశించారు.శుక్రవారం రఘునాదపల్లి మండలం బానాజిపేట ను సందర్శించి స్వశక్తి మహిళల స్కూల్ యూనిఫామ్ కుట్టు శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్ప తో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంక్షేమం కొరకు అందిస్తున్న యూనిఫామ్ దుస్తులు చేరాయని,సకాలంలో కుట్టించి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పరామర్శ



మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

కారు ప్రమాదానికి గురై ఆర్వీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బచ్చన్నపేటమండల ఎంపిటిసిల ఫోరం మండలాధ్యక్షుడు దూడల కనకయ్య ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించి హాస్పిటల్ సూపర్ండెంట్ మరియు డాక్టర్ తోటి మాట్లాడడం జరిగింది. మెరుగైన వైద్య చికిత్స అందించమని కోరడం జరిగింది సోమవారం వరకు డిశ్చార్జ్ చేస్తామని డాక్టర్లు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆరోగ్యం కాపాడుకోవాలని వారికి తెలిపారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ నెంబర్ షబ్బీర్, ఎంపిటిసి కర్నాల వేణు, యూత్ నాయకుడు అనిల్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం

**అన్నదాన ప్రభు గన్నోజి నవీన్ చారి**



కొత్తూరు మే 17 (మన సాక్షి గొంతుక )

కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 331వ ఆరాధన మహోత్సవం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జరిపారు. స్వామివారి పల్లకి సేవ మరియు స్వామివారి ఆరాధన పూజా కార్యక్రమాలు మేళ తాళాల మధ్య శాస్త్ర యుక్తంగా స్వామివారికి ధూపదీప నైవేద్యాలు అర్పించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.అనంతరం అన్నదాన ప్రభు,సంఘ ఉపాధ్యక్షులు గన్నోజి నవీన్ చారి అందరినీ మెప్పించి అందరికీ ఆదర్శమయ్యారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం,గ్రామ పెద్దలు,ప్రజలు, యువకులు,అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## హెచ్ఎండబ్ల్యూఎస్ స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్ లో శంషాబాద్ మున్సిపల్ వాటర్ మేన్స్ డి. నాగేష్ డి. యాదగిరి ప్రశంస పత్రాలు అందజేత

**వీరిని అభినందించిన శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు,**

మన సాక్షి గొంతుక /శంషాబాద్

హైదరాబాద్ లో థీమ్ పార్క్ జూబ్లీహిల్స్ రైన్ వాటర్ ఎక్స్పర్ట్ జల సత్యనారాయణ మరియు హెచ్ఎండబ్ల్యూఎస్ స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ సార్ల ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్ లో 26మున్సిపాలిటీల నుండిప్రతి మున్సిపల్ వాటర్ మేన్స్ ఇద్దరు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొని వర్షం నీరు నిల్వ ఇంకుడు గుంతల వల్లన మనకు కలిగే ప్రయోజనాల గురించి మరియు నీరు వృధా చేయడం వలన కలిగే నష్టాలు గురించి సంభాషించారు. ఉత్తమ ప్రతిభా చాటిన శంషాబాద్ మున్సిపల్ వాటర్ మేన్స్ డి. నాగేష్ డి. యాదగిరి లను అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. తమ విధివిధానాలను సక్రమంగా నిర్వర్తించాలని సూచనలు చేశారు. కార్మికులను ప్రోత్సహించేందుకే ఈ బహుమతులను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.ముఖ్యంగా వర్షం నీరు నిల్వ ఇంకుడుగుంతల వలన కలిగే ప్రేయజనాలు మరియు నీటి వృధా వలన కలిగే నష్టాలు గురించి సంబాశించారు సార్ వాళ్ళు అడిగిన ప్రశ్నలకు మన శంషాబాద్ నుండి వెళ్లిన వాటర్ మేన్స్ చురుకుగా సమాధానం చెప్పినందుకు గాను అభినందించి డి. నగేష్ డీ. యాదగిరి కి ప్రశంసాపత్రం అందచేశారు శంషాబాద్ మున్సిపల్ నుండి వెళ్లిన ఇద్దరు వాటర్ మేన్స్ ని ఈరోజు 17 శుక్రవారం2025నాడు మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, ఏ ఈ . నరేష్ సార్ శానిటేషన్ ఎస్ ఐ లక్ష్మన్ సార్ వాటర్ మేన్స్ సూపర్ వైజర్ దశరథ్ వీరందరు వాటర్మేన్స్ డి. నగేష్ యాదగిరి ని అభినందించారు.

## పరిమితికి మించి తూకం వేస్తున్నారు

**రైతుల ఆవేదన**

మన సాక్షి గొంతుక
మే 17(చెన్నూరు)





మండలంలోని అధికార పార్టీకి చెందిన పలువురు వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఘరణా మోసాలకు తెరలేపుతున్నారు. పరిమితికి మించి తూకం వేస్తూ, అధికంగా వచ్చిన వడ్లను వారి కుటుంబ సభ్యుల ఖాతాలకు మల్లిస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మూడు రోజుల క్రితం రైతుల వద్ద నుండి వడ్లు కొనుగోలు చేసే క్రమంలో ఒక్కో బస్తాకు పరిమితికి మించి 42కిలోల తూకం వేయడమే కాకుండా సెంటరు నుండి వెళ్లిన మూడు లారీల నుండి దాదాపు 24క్వింటాల కోత విధించి మరొకరి పేరున ఆ వడ్లను మల్లించగా, రైతులు ఇదేంటని ప్రశ్నించగా సెంటరు నిర్వాహకుడు పొంతనలేని సమాధానం చెప్తూ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఆరు నెలలుగా కడుపు కట్టుకొని కష్టపడి పండించిన పంటను వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చాకచక్యంగా తమని దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుయికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ కష్టాన్ని దోచుకుంటున్న వడ్ల కొనుగోలు కేంద్ర నిర్వాహకుడిపై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని, మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

## ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**– జాడి తిరుపతి, బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు**

మన సాక్షి గొంతుక మే 17(చెన్నూరు)




ఆధార్ కేంద్రాలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చెన్నూరు పరిసర ప్రాంతాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు జాడి తిరుపతి జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ప్రజలకు అనుకూలంగా పలు ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉండేవని, వాటిని యదావిధిగా కొనసాగించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు గర్రెపల్లి వెంకట నర్సయ్య పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా.... ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలి

**బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి**

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం





జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం శ్రీనివాస గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును ఉద్దేశించి ఎన్నికలలో భాగంగా జనగామ నియోజకవర్గానికి కరీంనగర్ తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు ఇంచార్జ్ గా మహ్మద్ అఖిల్ పాష మరియు మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గెలుపుకు అందరం సమిష్టిగా పనిచేయాలి అని ఓటర్లను రెండవ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలానికి చెందినటువంటి నాయకులు , స్టేట్ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్, జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, మాసాపేట రవీందర్ రెడ్డి, జంగిటి నరేష్, చెరుకురి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, ఎద్దు హరీష్, పలు గ్రామ శాఖ అధ్యక్షులు ,మాజీ సర్పంచులు, మండలఉపాధ్యక్షులు, మండల జనరల్ సెక్రెటరీ, మండల బీసీ ,ఎస్సీ ,ఎస్టీ సెల్ అధ్యక్షులు, మైనార్టీ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,అన్ని గ్రామాల అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు ,కార్యదర్శిలు ,ప్రధాన కార్యదర్శులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మహా అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



పట్టణానికి చెందిన అయ్యప్ప వాటర్ ప్యూరిఫైయర్ ప్రొప్రైటర్ బైరు రాజు షాప్ ఓపెనింగ్ సందర్భంగా శుక్రవారం రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి షాప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు మాట్లాడుతూ అయ్యప్ప వాటర్ ప్యూరిఫైయర్ షాప్ ఓపెనింగ్ సందర్భంగా యజమాని బైరు రాజు చాలా మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని సమాజంకు ఒక ఆదర్శంగా నిలిచారని తెలిపారు.ప్రతి ఒక్కరు పౌరుడు సందర్భం ఏదైనా కానీ అనాధలకు వృద్ధులకు నిలువ నీడలేని నిరాశ్రయులకు ఒక పూట ఆకలి తీర్చి జరుపుకోవడం చాలా శుభపరిణామని భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా సమాజంలో అనాధలను మనలా ఒకరిలా భావించి తోచినంత సహాయం చేసి అక్కున చేర్చుకోవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ మార్కెట్ మాజీ డైరెక్టర్ ఋషిగంపుల ఆంజనేయులు,టీమ్ సభ్యులు సల్ల మహేష్,శాడ ఆశీష్, కరుణ్,మద్దెల కార్తిక్,ఓరుగంటి వంశి మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ మర్డర్

## 72 గంటల్లోనే చేదించిన పోలీసులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ములుగు జిల్లా/మే 17:



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామం అంగన్వాడీ టీచర్ ఈనెల 14 న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు.ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ములుగు డి.ఎస్.పి ఎన్.రవీందర్ ఈ కేసు వివరాలను శుక్రవారం వెల్లడించారు.ఈ సందర్భంగా ములుగు డిఎస్పి రవీందర్,పస్రా సీఐ శంకర్,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ.. మృతురాలి కొడుకు రణం చరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,పస్రా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డిల ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి సీసీ పుటేజ్ ఆధారంగా వారి కాల్ డేటా ఆధారంగా పూర్తి ఆధారాలు సేకరించి నింది తులను పట్టుకున్నట్లు తెలిపారు.చిన్న బోయినపల్లి గ్రామానికి చెందిన రడం సుజాత ఈనెల 14వ తారీఖున అంగన్వాడిలో విధులు నిర్వహించుకుని తిరిగి వారి స్వగ్రామమైన చిన్నబోయి నపల్లికి బయలుదేరింది.ఆర్టీసీ బస్సు మిస్ కావడం తో అంతకుముందే పరిచయం ఉన్న ఆకుదారి రామయ్య బైకుపై నాంపల్లి గ్రామ శివారులోని నీళ్ల గొర్రె వద్ద దించడం జరిగింది.అంతకుముందే అక్కడే ఉన్నా పగిడి జంపయ్య నీలవరి వద్దకు మృతురాలిని తీసుకెళ్లి అక్కడ ఆకుదారి రామయ్య,పగిడి జంపయ్య ఇద్దరూ ఆమెను అడవిలో కొద్దిదూరం తీసుకెళ్లి అత్యాచారం చేసి,ఆమె మెడలోని బంగారు గొలుసు తాడును లాక్కునే ప్రయత్నం చేశారు.ఆమె ప్రతిఘటించడంతో పగిడి జంపయ్య ఆమె తలపై రాయితో కొట్టి,ఆమె స్కార్ఫ్ తో మెడకు చుట్టి హత్య చేసి,మృతురాలి మెడలో నుంచి మూడు తులాల బంగారం గొలుసు తీసుకొని హ్యాండ్ బాగ్ ను మొబైల్ ఫోన్ను అడవిలో దూరంగా పడేసి తిరిగి వారి రొయ్యూరు గ్రామానికి వెళ్లి పోయినట్లు తెలిపారు.కాగా శుక్రవారం 17వ తారీకు రోజున ఉదయం కాటాపూర్ క్రాస్ వద్ద పస్ర సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్,తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తో వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై హర్వాయి వైపు నుండి వస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు.కాగా నిందితులు రొయ్యూ రు గ్రామానికి చెందిన ఆకుదారి రామయ్య (45), పగిడి జంపయ్య (42) గా నిందితులను గుర్తించినట్లు తెలిపారు.నిందితుల నుండి మోటార్ సైకిల్ హీరో గ్లామర్ టీఎస్ 16 ఈ కే 3264,మూడు తులాల పుస్తెలతాడు,పుస్తెలు హ్యాండ్ బ్యాగ్ మృతురాలి బ్యాంక్ పాస్బుక్,ఆధార్ కార్డును స్వాధీనం పరుచు కున్నట్లు తెలిపారు.నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిం చినట్లు తెలిపారు.కాగా చాకచక్యంగా వ్యవహరించి అతి తక్కువ సమయంలో నిందితులను పట్టుకున్న పస్రా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్సై చింత నారాయణ,హెచ్ సి కిషన్,పిసి పూజారి రమేష్,జాజ సాంబయ్య, అప్పాల రమేష్,గోపు రాజీవ్,కాసగోని రాజేష్ పోలీసు లను ఉన్నతాధికారులు అభినందించారు.






# భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి

**– మేకల ఆనంద్ ముదిరాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రీమ్ రాజ్**

**–బీజేవైఎం నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా మేకల ఆనంద్ బీజేవైఎం నాయకునికి జన్మదిన వేడుకలు**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/శంషాబాద్

శంషాబాద్ రాజకీయంలో అంచలంచలుగా ఎదుగుతున్న బీజేవైఎం యువ నాయకులు మేకల ఆనంద ముదిరాజ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, ప్రజలకు సేవ




చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ ఆకాంక్షించారు. శుక్రవారం ఈ మేరకు ఆనంద్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని బీజేవైఎం నాయకుల ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్, హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాలలో మాత్రమే ప్రజలకు సంపూర్ణమైన సేవా కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలోబీజేపీ రంగా రెడ్డి జిల్లా కార్య ధర్మ నానవాలా కుమార్ యాదవ్ .,వెంకటేష్ సతీష్ రెడ్డి,కొనమల శ్రీనివాస్,మురళి,మేకల పవన్ సిద్ధాంతి భాస్తి నాయకులు,బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూమ్ కాదు.. రియల్టీ ఢామ్

**భూముల విలువ పెంచితే ఇబ్బందే**

**రాష్ట్రంలో స్తబ్దుగా భూముల విక్రయాలు**

**భూ విలువను పెంచితే మరింత భారం**

**మార్కెట్ రెండున్నర నెలలుగా తిరోగమనం**

**రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లో ఆందోళన**

**ఇప్పుడు పెంచడం సరికాదని సూచన**

హైదరాబాద్, మే 17

రాష్ట్రంలో భూముల విలువను, స్టాంప్ డ్యూటీని పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయంపై రియల్ ఎస్టేట్ వర్గాల నుంచి భిన్నమైన స్పందన వ్యక్తమవుతున్నది. ఆదాయాన్ని పెంచుకోవాలని ప్రభుత్వం భావించడం సమంజసమే అయినా ప్రస్తుతం రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం స్తబ్దుగా ఉన్నదని, ఇలాంటి పరిస్థితుల్లో పెంపు సరికాదని స్పష్టం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో భూముల విలువ విపరీతంగా పెరిగినప్పుడో లేక క్రయవిక్రయాలు జోరుగా ఉన్నప్పుడో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే క్రయవిక్రయాలపై పెద్దగా ప్రభావం ఉండదని చెప్తున్నారు. ఉదాహరణకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత 2014 నుంచి 2021 వరకు కేసీఆర్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఫీజులు పెంచలేదు.

టీఎస్ఐపాస్ లాంటి పథకాల ద్వారా పెట్టుబడులను ఆకర్షించడం, టీహబ్ లాంటి వినూత్న ప్రయత్నాలు, సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లను నిర్మించడం, చెరువులను నింపడం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం, కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు తదితర చర్యల ద్వారా రాష్ట్రంలో భూముల ధరలు విపరీతంగా పెరిగేలా చేసింది. స్వరాష్ట్రం ఏర్పడేనాటికి రూ.లక్షలు కూడా పలకని భూముల విలువ ఏకంగా రూ.కోట్లకు చేరింది. పట్టణీకరణ, అపార్ట్‌మెంట్ సంస్కృతి పెరిగింది. హైదరాబాద్ నగరం ఔటర్ రింగ్‌రోడ్‌ను కూడా దాటి విస్తరించింది. ఆ తర్వాతే 2021 జూలైలో మొదటిసారి భూముల విలువను, రిజిస్ట్రేషన్ ఫీజును సవరించింది. అప్పటివరకు మార్కెట్ విలువపై 6 శాతంగా ఉన్న రిజిస్ట్రేషన్ ఫీజును 7.5 శాతానికి పెంచింది.

భూముల విలువను సైతం వ్యవసాయ భూమికి ఎకరాకు చొప్పున, ఖాళీ ప్లాట్లకు చదరపు గజం చొప్పున, ఇండ్లు, అపార్ట్‌మెంట్ ప్లాట్లకు చదరపు అడుగు చొప్పున కనీస ధర నిర్ణయించడంతోపాటు మార్కెట్ విలువను పెంచింది. మార్కెట్‌లో పెరిగిన ధరలతో పోల్చినప్పుడు ప్రభుత్వ ధరల పెంపు ప్రభావం పెద్దగా



కనిపించలేదు. ఆ తర్వాత 2022 ఫిబ్రవరిలోనూ మరోసారి భూముల విలువను సవరించింది. అయినా క్రయవిక్రయాలపై పెద్దగా ప్రభావం కనిపించలేదు. కానీ, ప్రస్తుత పరిస్థితులు వేరు. నిరుడు సెప్టెంబర్ నుంచి వరుసగా ఎన్నికలు రావడం, కొత్త ప్రభుత్వం స్థిరంగా ఉంటుందా? లేదా? అన్న అనుమానాలు నెలకొనడం, రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోవడంతో ప్రస్తుతం మార్కెట్ ఆశాజనకంగా లేదు.

ఫార్మాసిటీ రద్దు, జిల్లాల సంఖ్య కుదింపు వంటి ప్రభుత్వ నిర్ణయాలు, సాగునీరు లేక పంటలు ఎండిపోవడం, కరువు వంటి పరిస్థితులతో క్రయవిక్రయాలు తగ్గిపోతున్నాయి. నిరుడు నవంబర్ నుంచి మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగుతున్నది. గత రెండున్నర నెలల నుంచి మార్కెట్ తిరోగమనంలో సాగుతున్నది. గత 45 రోజుల్లో రిజిస్ట్రేషన్ల సంఖ్య దాదాపు 27%, ఆదాయం 12% పడిపోయింది. ఇలాంటి సమయంలో భూముల విలువ, రిజిస్ట్రేషన్ ఫీజును పెంచడం సరికాదని రియల్ ఎస్టేట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

**పెంపు ప్రక్రియ ఇలా..**

రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు భూముల విలువను, స్టాంప్ డ్యూటీని సవరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై శనివారం జరిగే క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ ఫీజుల పెంపుపై కార్యాచరణ అమలు చేయనున్నట్టు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు తెలిపాయి. ముందుగా సర్వే నంబర్ల వారీగా ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు ఏ విధంగా ఉన్నాయి, ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ విలువ ఎంత ఉన్నదో వివరాలను సేకరించనున్నారు. వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలకు ఈ విధానాన్ని వర్తింపజేస్తారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల రమేష్**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

గత ప్రభుత్వఅరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచడమే కాక, నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా మారిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వరంగల్–ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న విజయంకై నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సూచించారు.





# బుట్ట బొమ్మ పరువాల విందు

బాలీవుడ్ నుంచి మళ్లీ టాలీవుడ్ కు 'డీజే' సినిమాతో వచ్చింది. అల్లు అర్జున్, హరీష్ శంకర్ కాంబోలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు పూజా హెగ్డే కు మంచి పేరును తెచ్చి పెట్టింది. దాంతో టాలీవుడ్ లో వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. హీరోయిన్ గా పూజా హెగ్డే టాలీవుడ్ లోని దాదాపు అందరు స్టార్ హీరోలకు జోడీగా నటించింది. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడికి కాస్త అవకాశాలు తగ్గాయి. బాలీవుడ్ తో పాటు కోలీవుడ్ లో కూడా ఈ అమ్మడు ప్రయత్నాలు చేస్తుంది కానీ ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఈ బుట్టబొమ్మ అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం తగ్గడం లేదు. ఈ మధ్య కాలంలో వరుసగా అందాల షో ఫోటోలు షేర్ చేయడం ద్వారా మళ్లీ టాలీవుడ్ లో బిజీ అవుతుందా అనే చర్చ కూడా జరుగుతుంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ బుట్టబొమ్మ సొంతం. అందుకే ఫోటోలకు మంచి స్పందన వస్తుంది. సోషల్ మీడియాలో పూజా హెగ్డే ఏ ఫోటో షేర్ చేసినా కూడా వెంటనే లక్షల్లో లైక్స్ మరియు షేర్స్ రావడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సింపుల్ అండ్ స్వీట్ లుక్ లో క్లీ వేజ్ షో చేస్తూ పూజా హెగ్డే అందాల షో కి అంతా ఫిదా అవుతున్నారు.



# తనీషా.. బికినీ షో

ప్రముఖ నటి తనూజా కుమార్తె బాలీవుడ్ అందాల కథానాయిక కాజోల్ సోదరి అయిన తనీషా ముఖర్జీ సినిమాలతో కంటే ప్రేమాయణాలతోనే నిరంతరం చర్చల్లో నిలిచింది. ఇక సినిమాల కంటే ఫోటో షూట్ ల పైనే ఆమెకు మక్కువ. అందుకే ఆమె ర్జీ లేటెస్ట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఈ వేసవిని మరింత వేడిగా మార్చేస్తున్నాను అంటూ తనీషా బికినీ ఫోటోలను ఇన్ స్టాలో షేర్ చేయగా అవి ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. తనీషా బికినీలో సంథింగ్ స్పెషల్ గా హాట్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు.


Tanishaa Mukerji

# మెస్సీ హెయిర్‌తో మెస్మరైజ్

## శ్రీలీల అందాల విందు



టాలీవుడ్ క్యూట్ బ్యూటీ శ్రీలీల గురించి ఆమె అందాల గురించి తెలుగు సినీ ప్రియులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టాలీవుడ్ క్యూట్ బ్యూటీ, కుర్రకారు హాట్ ఫేవరెట్ అయిన హీరోయిన్ శ్రీలీల గురించి తెలుగు సినీ ప్రియులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.2021లో పెళ్లి సందడి సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగు పెట్టిందీ క్యూట్ బ్యూటీ. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలిచింది.ప్పటి నుంచి పలు ప్రాజెక్టులతో బిజీబిజీగా గడుపుతున్న ఈమె ఇప్పుడు వరుస ప్రాజెక్టలతో దూసుకెళ్తోంది.ముఖ్యంగా కుర్రకారు హాట్ ఫేవరెట్ అయిన ఈ క్యూట్ బ్యూటీ మహేష్ బాబు, పవన్ కల్యాణ్, విజయ్ దేవరకొండ వంటి టాప్ లీగ్ హీరోలతో కలిసి పని చేస్తోంది.ఓవైపు వరుసుగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉండే ఈ క్యూట్ బ్యూటీ సోషల్ మీడియా లోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది.ఎప్పటికప్పుడు తన అందమైన ఫొటోలను సోషల్ మీడియాలో పెడుతూ రచ్చ చేస్తుంటుంది.తాజాగా ఈ క్యూట్ బ్యూటీ ఇన్ స్టాగ్రామ్ వేదికగా అందమైన హాట్ హాట్ ఫొటోలను పోస్ట్ చేసింది. అందులో డేనిమ్ జీన్స్ వేసుకొని పరువాలు ఆరబోసింది. ఈ ఫొటోలు చూసిన ప్రతీ ఒక్కరూ అందంగా ఉన్నావు, అదిరిపోయావు అంటూ పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.నీ అందాలు తట్టుకోవడం చాలా కష్టంగా ఉంది బ్యూటీ అంటూ పలువురు నెటిజెన్లు తమ మనసు లోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు.



# అగ్గి రాజేస్తున్న ప్రగ్యా



ప్రగ్యా జైశ్వాల్ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. చిట్టిపొట్టి దుస్తుల్లో మంటలు రేపిన సందర్భాలెన్నో. ఫ్యాషన్ వరల్డ్ లో తనకంటూ ఓ ప్రత్యేకమైన ఐడెంటిటీని సంపాదించుకుంది. చేతిలో సినిమాలు లేకపోయినా ఇంకా కాంపిటీషన్ లో ఉంది అంటే? అందుకు కారణం ప్రగ్యా లో ఆ రకమైన అప్పీరియన్స్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. సందర్భాన్ని బట్టి చిచ్చర పిడుగులా చెలరేగుతుంది. డిజైనర్ దుస్తుల్లో అగ్గిరాజేస్తుంది. బికినీ..టూ పీస్..థై ఎలివేషన్స్ లతో మంటలు పుట్టిస్తుంది. తాజాగా అమ్మడు మరో హాట్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా థై షోతో గుబులు పుట్టించే బాధ్యత మరోసారి తీసుకుంది. వైట్ కలర్ షర్ట్ లో ప్రగ్యా థై ఎలివేషన్ పీక్స్ లో ఉంది. టాప్ నుంచి థై వరకూ షర్ట్ తోనే మ్యానేజ్ చేసింది. ఒకవైపు వైట్..మరోవైపు లైట్ బ్లూ కలర్ డిజైన్ షర్ట్ లో తనలో బ్యూటీని పర్ఫెక్ట్ గా లాంచ్ చేసింది. అక్కడ నుంచి రచ్చ మామూలుగా లేదు. ఇక అమ్మడి స్కిన్ టోన్ గురించైతే చెప్పేదేముంది. పాల నురుగుల సౌందర్యంతో ఆహా అనిపిస్తుంది. మునుపటి కంటే మరింత సౌందర్యవంగా హైలైట్ అవుతుంది. అమ్మడి వయసు 36 దాటినా 26 బ్యూటీలా మెరిసిపోతుంది.

